23-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - మీ ఇంటి పేరును సదా గుర్తుంచుకోండి, మీరు ఈశ్వరీయ సంతానము, మీది ఈశ్వరీయ కులము, మీరు దేవతలకన్నా ఉన్నతమైనవారు, మీ మ్యానర్స్ చాలా రాయల్ గా ఉండాలి"

ప్రశ్న:- తండ్రి పిల్లలను తమ సమానంగా ప్రేమసాగరులుగా తయారుచేసారు, దానికి గుర్తు ఏమిటి?

జవాబు:- పిల్లలైన మీరు తండ్రి సమానంగా ప్రియముగా అయ్యారు, అందుకే మీ స్మృతిచిహ్న చిత్రాలను అందరూ ప్రేమిస్తారు, ప్రేమతో చూస్తూ ఉంటారు. లక్ష్మీ-నారాయణులు సదా హర్షితముఖులుగా, రమణీకముగా ఉంటారు. బాబా మనల్ని జ్ఞాన-యోగాలతో చాలా-చాలా మధురముగా తయారుచేస్తున్నారని ఇప్పుడు మీకు తెలుసు. మీరు నోటి నుండి సదా జ్ఞానరత్నాలే వెలువడేలా ఉండాలి.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు... (తూ ప్యార్ కా సాగర్ హై...)

ఓం శాంతి. నీవు ప్రేమ సాగరుడవు అని ఎవరి మహిమను గాయనం చేస్తారు. ఇది ఏ మనుష్యుల మహిమ కాదు. నీవు ప్రేమ సాగరుడవు, శాంతి సాగరుడవు, పవిత్రతా సాగరుడవు అని అంటారు. ఇప్పుడు మీరు పవిత్రంగా అవుతారు. వివాహం చేసుకోకుండా ఉండేవారు ఎంతోమంది ఉన్నారు, సన్యాసము తీసుకోకుండా కూడా పవిత్రంగా ఉండేవారు ఎంతోమంది ఉన్నారు. గృహస్థ వ్యవహారంలో జనకుని సమానంగా జ్ఞానాన్ని తీసుకోవాలి అని అంటూ ఉంటారు. వారి గురించి చరిత్ర ఉంది. నాకు ఎవరైనా బ్రహ్మ జ్ఞానాన్ని వినిపించండి అని అన్నారు. వాస్తవానికి బ్రహ్మ జ్ఞానము అని అనాలి. పరమపిత పరమాత్మ వచ్చి బ్రహ్మ ద్వారా బ్రహ్మకుమారులు-కుమారీలకు జ్ఞానాన్ని ఇస్తారు.

మీకు తెలుసు - ఈ సమయంలో మన ఇంటి పేరు బ్రహ్మకుమార్-బ్రహ్మకుమారీ, మనం ఈశ్వరీయ సంతానము. ఆ మాటకొస్తే, అందరూ - మేము ఈశ్వరుని సంతానము అని అంటారు. అంటే తప్పకుండా పరస్పరం సోదరులు అయినట్లు, మరి అలాంటప్పుడు స్వయాన్ని తండ్రి అని పిలుచుకోలేరు. కావున ఫాదర్ హుడ్ (పితృత్వము) అవ్వదు, బ్రదర్ హుడ్ (సోదర భావము) అని అనాలి. ఒకటేమో - మీరు బ్రహ్మకుమార్-బ్రహ్మకుమారీగా పిలవబడతారు, ఇంకొకటి - మీరు ఎవరికైతే కుమార్-కుమారీలో, వారిని మమ్మా-బాబా అని అంటారు. మేము శివబాబా మనుమలము-మనుమరాళ్ళము, బ్రహ్మకుమార-కుమారీలము అని పిల్లలకు తెలుసు. భారత్ లో అనేక శాస్త్రాలు, వేదాలు, పురాణాలు మొదలైనవి అందరూ చదువుతారు. సర్వ శాస్త్రమయి శిరోమణి శ్రీమత్ భగవత్ గీత. గీత ద్వారా సత్యయుగ స్థాపన జరుగుతుంది. గీతా జ్ఞానాన్ని జ్ఞానసాగరుడైన పరమాత్మ ఇచ్చారు. ఈ జ్ఞాన నదులన్నీ జ్ఞానసాగరుని నుండి వెలువడతాయి. పావనంగా అయ్యేందుకు నీటి గంగ నుండి జ్ఞానం ఏమైనా లభిస్తుందా. సద్గతి అనగా పావనంగా అవ్వడము. ఇది తమోప్రధాన పతిత ప్రపంచము. ఒకవేళ పావనంగా అయితే ఎక్కడ ఉంటారు. తిరిగి అయితే వెళ్ళలేరు. అలాంటి నియమం లేదు. అందరూ పునర్జన్మలను తీసుకుని తమోప్రధానంగా అవ్వాల్సిందే. తండ్రి జ్ఞానసాగరుడు. మీరు ప్రాక్టికల్ గా వింటున్నారు. దీనిని ఎవరూ కాపీ చేయలేరు. మేము కూడా అదే జ్ఞానాన్ని ఇస్తున్నాము అని అనేవారు ఎంతోమంది ఉన్నారు, కానీ అలా కాదు. ఇక్కడ ఎవరికి జ్ఞానం లభించినా వారు బ్రహ్మకుమార్-బ్రహ్మకుమారీగా పిలువబడతారు, బ్రహ్మకుమార్-బ్రహ్మకుమారీగా పిలువబడే సంస్థ ఇంకేదీ లేదు. అయితే డ్రెస్ కూడా ఇదే ధరించినా కానీ, మేము బ్రహ్మ పిల్లలము అని ఎలా అంటారు. ఇతనికి నేను బ్రహ్మ అన్న పేరును పెట్టాను. ఇతడికి కూర్చుని అర్థం చేయిస్తాను. మీతో కూడా ఈ విధంగా చెప్తారు - బ్రహ్మకుమార-కుమారీలైన మీకు కూడా మీ జన్మల గురించి తెలియదు, నాకు తెలుసు. ఇప్పుడు సంగమయుగంలో కాళ్ళు మరియు పిలక ఉన్నాయి, దీని ద్వారా పాత ప్రపంచం మారి కొత్తదిగా అవుతుంది. సత్య, త్రేతా, ద్వాపర, కలియుగాలు... ఇలా సృష్టి వృద్ధి చెందుతూ ఉంటుంది. ఇప్పుడు ఇది అంతిమము, ప్రపంచము మారి కొత్తదిగా అవ్వనున్నది. తండ్రి వచ్చి త్రికాలదర్శిగా తయారుచేస్తారు. వారు ప్రేమసాగరుడు, మరి తప్పకుండా అదే విధంగా ప్రియముగా తయారుచేస్తారు. లక్ష్మీ-నారాయణులలో చూడండి, ఎంతటి ఆకర్షణ ఉంది. ఎంతగా లక్ష్మీ-నారాయణుల రమణీకమైన హర్షిముఖ చిత్రాన్ని చూస్తారో, అంతగా సీతారాములది చూడరు. లక్ష్మీ-నారాయణులను చూడడంతోనే సంతోషము కలుగుతుంది. రాధాకృష్ణుల మందిరంలోకి వెళ్ళడం వలన కూడా అంతటి సంతోషము కలగదు. లక్ష్మీ-నారాయణులకు రాజ్యభాగ్యము ఉంది. ఇప్పుడు ప్రపంచానికైతే ఈ విషయాల గురించి తెలియదు. బాబా మనల్ని చాలా మధురంగా తయారుచేస్తారని మీకు తెలుసు. లక్ష్మీ-నారాయణులను జ్ఞానసాగరుడు అని అనరు. వారు ఈ జ్ఞానయోగాల ద్వారా ఈ విధంగా

తయారయ్యారు. ఇప్పుడు మీరు కూడా అలా తయారవుతారు. ప్రపంచం ఒకటిగా అవ్వాలి, ఒకే రాజ్యం ఉండాలి అని మనుష్యులు కోరుకుంటారు. ఒకానొకప్పుడు ఒకే రాజ్యం తప్పకుండా ఉండేదని గుర్తు తెప్పిస్తారు. కానీ అందరూ కలిసి ఒక్కటిగా అయిపోతారని కాదు. అలా కాదు, అక్కడైతే చాలా కొద్దిమంది మనుష్యులు ఉండేవారు. మనము ఈశ్వరీయ సంతానమని మీరు భావిస్తారు. ఈశ్వరుడు సర్వత్రా హాజరై ఉన్నారని అంటారు, కానీ అలా హాజరై ఉంటుంది అని ఆత్మ గురించి అంటారు. ఆత్మ సర్వవ్యాపి, అందరిలోనూ ఆత్మ ఉంది. అంతేకానీ అందరిలోనూ పరమాత్మ ఉన్నారని కాదు. మరి ప్రమాణం చేసే విషయమేముంది? ఒకవేళ మనలో పరమాత్మ ఉన్నట్లయితే మరి ఎవరిపై ప్రమాణం చేస్తాము? మనం ఒకవేళ తప్పుడు పనులు చేస్తే పరమాత్మ శిక్షిస్తారు. ఒకవేళ పరమాత్మ అందరిలోనూ ఉన్నట్లయితే ప్రమాణము మొదలైనవాటి విషయమే ఉండదు. ఇప్పుడు మీరు సాకారంలో ఉన్నారు, ఏ విధంగా ఆత్మను ఈ కళ్ళ ద్వారా చూడలేరో, మరి పరమాత్మను ఎలా చూస్తారు? నాలో ఆత్మ ఉంది అని ఫీల్ అవ్వగలరు. పరమాత్ముని సాక్షాత్కారం కలగాలి అని అంటారు, కానీ ఆత్మనే చూడలేనప్పుడు మరి పరమాత్మను ఎలా చూడగలరు? ఆత్మయే పుణ్యాత్మగా, పాపాత్మగా అవుతుంది. ఈ సమయంలో పాపాత్మగా ఉంది. మీరు ఎంతో పుణ్యం చేసారు, తండ్రి ముందు తనువు-మనస్సు-ధనములను సమర్పణ చేసారు. ఇప్పుడు పాపాత్ముల నుండి పుణ్యాత్ములుగా అవుతున్నారు. శివబాబాకు తనువు-మనస్సు-ధనములను బలి ఇస్తారు. ఇతను కూడా అర్పణ చేసారు కదా. తనువును కూడా సత్యమైన సేవలో ఇచ్చారు. మాతల ముందు అర్పణ చేసి ట్రస్టీగా వారిని చేసారు. మాతలను ముందుకు తీసుకువెళ్ళాలి. మాతలే వచ్చి శరణు తీసుకున్నారు, మరి వారి సంభాళన ఎలా జరగాలి? మాతలపై బలిహారమవ్వాల్సి ఉంటుంది. వందే మాతరం అని తండ్రి అంటారు. హాజరై ఉన్నారు అన్నదాని రహస్యాన్ని కూడా అర్థం చేయించారు. 'ఓ గాడ్ ఫాదర్' అని ఆత్మ పిలుస్తుంది. ఏ తండ్రిని పిలుస్తారు? ఇది అర్థం చేసుకోరు. మీరు లక్ష్మీ-నారాయణులుగా అవుతారు. మనుష్యులు ఎంతగా ప్రేమిస్తారు. వారిని మహాశయురాలు మరియు మహాశయుడు అని అంటారు. మీరు అంటారు - ఇప్పుడు మేము ఈశ్వరీయ కులానికి చెందినవారము, ఇంతకుముందు అసురీ కులానికి చెందినవారిగా ఉండేవారము. బ్రాహ్మణుల ఇంటి పేరే ఈశ్వరీయ సంతానము. బాపు గాంధీ కూడా - రామరాజ్యం కావాలి, కొత్త భారత్ లో కొత్త రాజ్యం ఉండాలి, వరల్డ్ ఆల్మైటీ అథారిటీ గవర్నమెంట్ ఉండాలి అని కోరుకునేవారు. దానిని అనంతమైన తండ్రే తయారుచేయగలరు. తండ్రి అంటారు - నేను వరల్డ్ ఆల్మైటీ అథారిటీని, ఉన్నతోన్నతమైన నిరాకారుడిని. బ్రహ్మ-విష్ణు-శంకరులు నా రచన. భారత్ శివాలయంగా, సంపూర్ణ నిర్వికారిగా ఉండేది, ఇప్పుడు సంపూర్ణ వికారీగా ఉంది. సంపూర్ణ నిర్వికారులుగా ఇక్కడ ఉంటారు అన్నది కూడా తెలియదు. ఒకే ప్రపంచం, ఒకే ఆల్మైటీ అథారిటీ రాజ్యం ఉండాలని కోరుకుంటారు. పరమాత్మ ఒకే వరల్డ్ ఆల్మైటీ అథారిటీ లక్ష్మీ-నారాయణుల దైవీ రాజ్యాన్ని స్థాపన చేస్తున్నారు, మిగిలినవారందరి వినాశనం ఎదురుగా నిలబడి ఉంది. అంతటి నషా ఉండాలి! ఇక్కడి నుండి ఇంటికి వెళ్తే మూర్ఛితులైపోతారు. సంజీవనీ మూలిక కథ ఉంది కదా. కానీ ఇది మన్మనాభవ అనే జ్ఞాన మూలిక. దేహాభిమానంలోకి రావడంతో మాయ యొక్క చెంపదెబ్బ తగులుతుంది. దేహీ-అభిమానులుగా అయినట్లయితే చెంపదెబ్బ తగలదు. మనం శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటాము. ఇది బ్రహ్మ యొక్క అంతిమ జన్మ, వారు కూడా వారసత్వాన్ని తీసుకుంటారు. డీటీ వరల్డ్ సావరీనిటీ ఇజ్ యూర్ గాడ్ ఫాదర్లీ బర్త్ రైట్ (దైవీ విశ్వ రాజ్యాధికారము మీ ఈశ్వరీయ జన్మ సిద్ధ అధికారము). పిల్లలైన మీలో దైవీ మ్యానర్స్ ఉండాలి. బ్రాహ్మణులైన మీరు దేవతలకన్నా ఉన్నతమైనవారు. మీరు చాలా మధురంగా మాట్లాడాలి. భాషణ చేసే సమయంలో మాట్లాడవలసి ఉంటుంది, ఇకపోతే వ్యర్థమైన విషయాలలోకి వెళ్ళకూడదు. నోటి నుండి సదా రత్నాలే వెలువడేలా చేయాలి. ఈ కళ్ళు ఉన్నా కానీ స్వర్గాన్ని మరియు మూలవతనాన్ని చూడండి. జ్ఞానమనే నేత్రము ఆత్మకు ప్రాప్తిస్తుంది. ఆత్మ ఇంద్రియాల ద్వారా చదువుతుంది. ఏ విధంగా జ్ఞాన దంతము వస్తుందో, అలా మీకు జ్ఞానమనే మూడవ నేత్రము లభించింది. తండ్రి వారసత్వాన్ని బ్రాహ్మణులకు ఇస్తారు, శూద్రులకు ఏమైనా ఇస్తారా. మూడవ నేత్రము ఆత్మకు లభిస్తుంది. జ్ఞాన నేత్రము లేకుండా తప్పొప్పులను అర్థం చేసుకోలేరు. రావణుడు తప్పుడు మార్గంలో నడిపిస్తాడు, బాబా సరైన మార్గంలో నడిపిస్తారు. సదా ఒకరి నుండి ఒకరు గుణాలను తీసుకోవాలి. గుణాలకు బదులుగా అవగుణాలను తీసుకోకూడదు.

డాక్టర్ నిర్మలను చూడండి, వారి స్వభావం చాలా మధురంగా ఉంటుంది. శాంత చిత్తముగా ఉండడము, తక్కువగా మాట్లాడడము వారి నుండి నేర్చుకోవాలి. ఆమె చాలా తెలివైన మరియు మధురమైన బిడ్డ. శాంతిగా కూర్చునే రాయల్టీ కూడా కావాలి. ఏదో కొద్ది సమయం స్మృతి చేసి, మిగిలిన రోజంతా వదిలేయడం కాదు. ఈ అభ్యాసం కూడా చేయాలి. తండ్రిని స్మృతి చేయడంతో శక్తి లభిస్తుంది. తద్వారా తండ్రి కూడా సంతోషిస్తారు. ఇటువంటి అవస్థ కలవారు ఎవరిని చూసినా, వెంటనే వారిని కూడా అశరీరిగా చేసేస్తారు. అశరీరిగా అయిపోతారు, శాంతిగా అయిపోతారు. కేవలం శాంతిగా

కూర్చోవడమనేది సుఖమేమీ కాదు, అది అల్పకాలిక సుఖము. శాంతిగా కూర్చుండిపోతే ఇక కర్మలు ఎలా చేస్తారు? యోగము ద్వారానే వికర్మలు వినాశనమవుతాయి. సత్యమైన సుఖము-శాంతి అయితే ఇక్కడ ఉండదు. ఇక్కడి ప్రతి వస్తువు అల్పకాలికమైనదే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

రాత్రి క్లాసు **9-4-68**

ఈరోజుల్లో - విశ్వంలో శాంతి ఎలా ఏర్పడాలి అన్న కాన్ఫరెన్స్ లు ఎక్కువగా జరుపుతూ ఉంటారు. వారికి చెప్పాలి - సత్యయుగంలో ఒకే ధర్మము, ఒకే రాజ్యము, అద్వైత ధర్మము ఉండేది. చప్పట్లు మ్రోగేందుకు వేరే ధర్మమేదీ లేదు. రామరాజ్యమే ఉండేది, అప్పుడే విశ్వంలో శాంతి ఉండేది. విశ్వంలో శాంతి ఏర్పడాలని మీరు కోరుకుంటారు. అదైతే సత్యయుగంలో ఉండేది. ఆ తర్వాత అనేక ధర్మాలు అవ్వడం వలన అశాంతి ఏర్పడింది. కానీ ఎవరైనా అర్థం చేసుకునేంత వరకు కష్టపడవలసి ఉంటుంది. ఇక ముందు వార్తాపత్రికల్లో కూడా వస్తుంది, అప్పుడు ఈ సన్యాసులు మొదలైనవారి చెవులలోకి కూడా వెళ్తుంది. మన రాజధాని స్థాపనవుతుంది, ఇది పిల్లలైన మీకు లభించే విశేషమైన పాలన. ఇదే నషా ఉంది. మ్యూజియం యొక్క ఆడంబరాన్ని చూసి ఎంతోమంది వస్తారు. లోపలికి వచ్చి ఆశ్చర్యపోతారు. కొత్త-కొత్త చిత్రాల గురించి కొత్త-కొత్త వివరణ వింటారు.

యోగము ముక్తి-జీవన్ముక్తి కొరకు అని పిల్లలకు తెలుసు. దీనిని మనుష్య మాత్రులెవరూ నేర్పించలేరు. పరమపిత పరమాత్మ తప్ప ఇంకెవరూ ముక్తి-జీవన్ముక్తి కొరకు యోగాన్ని నేర్పించలేరని కూడా వ్రాయాలి. సర్వుల సద్గతిదాత ఒక్కరే. దీనిని స్పష్టంగా వ్రాయాలి, దానిని మనుష్యులు చదవాలి. సన్యాసులు ఏమి నేర్పిస్తూ ఉండవచ్చు. యోగము-యోగము అని అంటూ ఉంటారు, వాస్తవానికి యోగాన్ని ఎవ్వరూ నేర్పించలేరు. మహిమ అంతా ఒక్కరిదే. విశ్వంలో శాంతిని స్థాపన చేయడము మరియు ముక్తి-జీవన్ముక్తులను ఇవ్వడము తండ్రి పనే. ఈ విధంగా విచార సాగర మంథనము చేసి పాయింట్లను అర్థం చేయించాలి. ఎలా వ్రాయాలంటే, ఆ విషయం మనుష్యులకు పూర్తిగా హత్తుకోవాలి. ఈ ప్రపంచమైతే మారాల్సిందే. ఇది మృత్యులోకము. కొత్త ప్రపంచాన్ని అమరలోకము అని అంటారు. అమరలోకంలో మనుష్యులు అమరులుగా ఎలా ఉంటారు అన్నది కూడా అద్భుతమే కదా. అక్కడ ఆయువు కూడా ఎక్కువగా ఉంటుంది మరియు వస్త్రాలు మార్చుకున్నట్లుగా సమయానికి తమకు తామే శరీరాన్ని మార్చుకుంటారు. ఇవి కూడా అర్థం చేయించే విషయాలు. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి మరియు దాదాల ప్రియస్మృతులు, గుడ్ నైట్ మరియు నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ స్వభావాన్ని చాలా మధురముగా, శాంతచిత్తముగా చేసుకోవాలి. చాలా తక్కువగా మరియు రాయల్టీతో మాట్లాడాలి.

2. తనువు, మనస్సు, ధనముల ద్వారా బ్రహ్మాబాబా సమానంగా ట్రస్టీలుగా ఉండాలి.

వరదానము:- జ్ఞానము మరియు యోగము యొక్క శక్తితో ప్రతి పరిస్థితిని క్షణములో పాస్ చేసే మహావీర్ భవ

మహావీర్ అనగా సదా లైట్ మరియు మైట్ హౌస్. జ్ఞానము లైట్ మరియు యోగము మైట్. ఎవరైతే ఈ రెండు శక్తులతో సంపన్నంగా ఉంటారో, వారు ప్రతి పరిస్థితిని క్షణములో పాస్ చేస్తారు. ఒకవేళ సరియైన సమయానికి పాస్ అవ్వకపోవడమనేది సంస్కారముగా అయినట్లయితే ఫైనల్ లో కూడా ఆ సంస్కారము ఫుల్ పాస్ అవ్వనివ్వదు. ఎవరైతే సరియైన సమయానికి ఫుల్ పాస్ అవుతారో, వారినే పాస్ విత్ ఆనర్ అంటారు. ధర్మరాజు కూడా వారికి ఆనర్ (గౌరవాన్ని) ఇస్తారు.

స్లోగన్:- యోగ అగ్నితో వికారాల బీజాన్ని భస్మము చేసినట్లయితే సమయానికి మోసపోరు.